ANDHRA BHOOMI Phone: Editorial — 74083
HYDERABAD ANDHRA PRADESH Office — 72344

Largest Circulated Telugu Daily Published From The Capital

ఉదయం * * Regd. A-309

ఆంధ్రభూమి ప్రకటనరేట్లు

డిస్ప్లే 240 సెం.మీ. వరకు సెం.మీ. 1కి		1-60
కాంట్రాక్టు 250 సెం.మీ. 12 నెలలు	...	1-20
కంపెనీ, మెండర్లు, కోర్టు నోటీసులు సెం.మీ.	...	2-40
కంపెనీ అధ్యక్షోపన్యాసాలు సెం.మీ.	...	1-60

వివరాలకు
అడ్వర్‌టయిజ్‌మెంట్ మేనేజర్
"ఆంధ్రభూమి"
సికిందరాబాద్ (ఆం. ప్ర.)

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరాశాస్త్రి 111567

ఆంధ్రభూమి చందా రేట్లు

	ఏజంటు ద్వారా	పోస్టు ద్వారా	విమానం ద్వారా
	రు.	రు.	రు.
సంవత్సరానికి	33-00	33-00	40-00
అర్థ సంవత్సరానికి	16-50	17-50	21-00
మూడు నెలలకు	8-25	9-25	11-00
ఒక నెలకు	2-75	—	—

సంపుటి 7 : సంచిక 27 ★ సికిందరాబాద్ 28-10-1966 శుక్రవారం ★ 6 పేజీలు: 8 పైసలు

డిసెంబర్‌లో భారత, ఈజిప్టు ఆర్థిక మంత్రుల సమావేశం

పరస్పర సహకారం, సమష్టి పథకాల పరిశీలనకు నిర్ణయం

అధ్యక్షుడు నాసర్, ప్రధాని ఇందిర చర్చలలో అంగీకారం కుదిరినట్లు ప్రకటన

న్యూఢిల్లీ, అక్టోబర్ 27

భారత, ఐక్యఅరబ్ రిపబ్లిక్‌ల మధ్య ఆర్థిక, సాంకేతిక సహకారం గురించి చర్చించే నిమిత్తం ఆర్థిక వ్యవహారాలశాఖలను నిర్వహించే ఉభయ దేశాల మంత్రుల సమావేశం డిసెంబర్ నెలలో ఇక్కడ జరుగుతుంది. పారిశ్రామిక, సాంకేతిక రంగాలలో సమష్టి పథకాలను చేపట్టే అవకాశాలను గురించి కూడా ఈ సమావేశం పరిశీలిస్తుంది.

ఐక్య అరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు నాసర్, ప్రధాని ఇందిరాగాంధి ఇక్కడ జరిపిన చర్చలలో ఈ నిర్ణయం చేశారు. భారతదేశంలో నాసర్ పర్యటన సమాప్తి సందర్భంగా వెలువడిన అధికార ప్రకటనలో ఇలా ఉంది. ఉభయ దేశాల మధ్య విదేశ వ్యవహారాలను గురించి పరస్పరం అభిప్రాయాలను తెలియ చేసుకొనేందుకై మంత్రుల లేక అత్యున్నత అధికారుల స్థాయిలో కనీసం ఏడాదికి ఒక పర్యాయం సంప్రదింపులు జరపాలని కూడా ఉభయ దేశాల నాయకులు నిర్ణయించారు. ఈ సమావేశం ఢిల్లీ, కైరోలలో వంతుల వారీగా జరుగుతాయి.

ఉభయ దేశాల మధ్య సాంస్కృతిక ఒప్పందాల క్రింద సంబంధాలను విస్తరింపచేయడం, ప్రతినిధి వర్గాలను పంపించుకుంటూ ఉండటం పెంపొందించేందుకై రెండు సంవత్సరాల కార్యక్రమం క్రింద సముచిత అధికార స్థాయిలో చర్చలు జరగాలని కూడా అంగీకరించటం జరిగింది.

ఉభయదేశాల మధ్య స్నేహం, పరస్పర అవగాహన పెంపొందుతుండటం పట్ల ఉభయదేశాల నాయకులు సార్వత్రిక వ్యక్తం చేస్తూ, ఉభయదేశాల సమష్టి ఆశయాలైన అలీనవిధానం, శాంతియుత సహజీవన విధానం, పురోగతి సాధన దృష్ట్యా ఈ మైత్రి మరింతగా దృఢతరం కాగలదని ఆశాభావాన్ని ప్రకటించారు.

అధికార ప్రకటన పూర్తిపాఠం

భారత ప్రభుత్వ అతిథిగా అహ్వానంపై రాష్ట్రపతి సమావేశానంతరం ఐక్య అరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు జమాల్ అబ్దుల్ నాసర్ ఈ నెల 25 నుండి 27వ తేదీ వరకు తమ అధికార పర్యటనలో ఢిల్లీలో గడిపారు. అధ్యక్షుడు నాసర్ వెంట ఉపాధ్యక్షుడు అలీ సబ్రీ ... జాతీయ ... స్పీకర్ అన్వర్ అల్ సాదత్, విదేశాంగ మంత్రి ఉపప్రధాని ... ముఖ్యమంత్రి ... పర్యటనలో పాల్గొన్నారు.

ఇక్కడ గడిపిన కాలంలో అధ్యక్షుడు నాసర్ ... గౌరవార్థం ఏర్పాటైన వివిధ సభలు విందులలో పాల్గొన్నారు. ఆ సందర్భంలో ఆయన ప్రధానమైన కొన్ని సంస్థల ప్రతినిధులతో సహా

(మిగతా 6వ పేజీలో)

నాసర్‌కు వీడ్కోలు

న్యూఢిల్లీ, అక్టోబర్ 27 యు.ఎన్.ఐ.

మూడు రోజుల పాటు ఇక్కడ గడిపి నేడు స్వదేశానికి వెడుతున్న ఐక్యఅరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు నాసర్‌కు పాలం విమానాశ్రయం వద్ద రాష్ట్రపతి డా. రాధాకృష్ణన్, ప్రధాని కేంద్రమంత్రులు, అధికార ప్రముఖులు అత్యాదరంగా ప్రజలు ఘనమైన వీడ్కోలు చెప్పారు.

నాసర్ పెద్దపెట్టున "నాసర్ చిరకాలం వర్ధిల్లాలి" "భారత-అరబ్ మైత్రి చిరస్థాయిగా వర్ధిల్లాలి" అని వ్రాసిన పతాకాలతో భారత అరబ్ విద్యార్థులు ప్రత్యేకంగా వచ్చారు. నాసర్ విమానం బయలుదేరే వరకు కూడా "నాసర్ జిందాబాద్" అని నినాదాలు చేస్తూనే ఉన్నారు.

నాసర్ వెంట రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ విమానాశ్రయానికి వచ్చారు. భారతసైనిక దళాల గౌరవ వందనాన్ని నాసర్ స్వీకరించారు. మంత్రులు, దౌత్యప్రముఖులతో ఆయన కరచాలనం చేశారు. ఐక్యఅరబ్ రిపబ్లిక్ ఉపాధ్యక్షుడు జకరియా మొహిద్దీన్ ఇతర అధికారులు అదే విమానంలో తిరిగి వెళ్ళారు.

గుజరాత్ ముఖ్యమంత్రి బహూకరణ

జామ్‌నగర్ : ప్రెసిడెంట్ నాసర్ న్యూఢిల్లీనుండి స్వదేశానికి తిరిగి వెడుతూ ఇక్కడ 45 నిముషాల సేపు ఆగారు. గుజరాత్ ముఖ్యమంత్రి శ్రీ హితేంద్ర దేశాయ్ "సిద్ధయ్యాదేవీడు" రజతనమూనాను ప్రెసిడెంట్ నాసర్‌కు బహూకరించారు.

కైరో చేరిక

కైరో : ప్రెసిడెంట్ నాసర్ నేడు స్వదేశానికి తిరిగివచ్చారు. ఆయనకు విమానాశ్రయంలో వేలాదిప్రజలు ఘన స్వాగతం ఇచ్చారు.

ఎన్నికలు వాయిదా వేసే ప్రసక్తి లేదు

కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీకి ప్రధాని హామీ

న్యూఢిల్లీ అక్టోబర్ 27 యు ఎన్ ఐ

జనరల్ ఎన్నికలు వాయిదా వేయాలనే అభిప్రాయం ప్రభుత్వానికి లేదని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నిన్నటి రోజున కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ కార్యవర్గానికి హామీ ఇచ్చినట్లు తెలుస్తోంది.

ఇటువంటి అభిప్రాయం తమకెప్పుడు కలగలేదని, నిర్ణీత కార్యక్రమం ప్రకారం ఎన్నికలు జరపడానికి సన్నాహాలు కొనసాగుతున్నాయని కూడా ప్రధాని చెప్పారని తెలియవస్తోంది.

దేశంలో ఏర్పడిన ఘటనలు, పరిస్థితుల దృష్ట్యా ఎన్నికలను వాయిదా వేయవలసి వుంటుందని, కొన్ని పత్రికలలో వెలువడిన వార్తలను శ్రీ హెచ్. సి. మాథుర్ ప్రధాని దృష్టికి తీసుకొనిరాగా శ్రీమతి ఇందిరాగాంధీ ఎన్నికలు వాయిదా వేసే ప్రసక్తి లేదని స్పష్టం చేశారు. ఈ సమస్యపై ప్రభుత్వదృక్పథం విషయంలో ఏలాంటి అస్పష్టత, సందిగ్ధత వుండకూడదని శ్రీ మాథుర్ అభిప్రాయపడ్డారు.

ఎన్నికలు వాయిదా వేయాలనే అభిప్రాయం లేదని శ్రీమతి ఇందిరాగాంధీ పేర్కొన్నట్లు తెలుస్తోంది.

బీహార్ రాష్ట్రంలో ఏర్పడిన క్లిష్టమైన ఘటనపరిస్థితుల దృష్ట్యా ఈ రాష్ట్రంనుండి అభ్యర్థుల నిర్ణయం చేయడానికి ఉద్దేశించిన బీహార్ ప్రదేశ్ ఎన్నికల కమిటీ సమావేశాన్ని ... కొద్ది రోజులపాటు వాయిదా వేయడం జరిగింది.

ఎద్దులుబెదిరి జనం మీదపడగా ఒకనిమృతి ఇద్దరికి గాయాలు

శివరామప్రసాద్ షష్టిపూర్తి ఊరేగింపులో దుర్ఘటన

మచిలీపట్నం, అక్టోబర్ 27 (పి టి ఐ)

రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ పై. శివరామప్రసాద్ షష్టిపూర్తి ఉత్సవాల సందర్భంగా జరిగిన ఊరేగింపులో కొన్ని ఎద్దులు బెదిరి జనంమీదికి రాగా జరిగిన తొక్కిసలాటలో ఒకవ్యక్తి మరణించాడు. మరో ఇద్దరు గాయపడ్డారు.

ఈ ఊరేగింపులో సుమారు లక్షమంది స్త్రీపురుషులు పాల్గొన్నారని అంచనా. శ్రీ శివరామప్రసాద్‌ను ఆయన ఇంటినుండి లక్ష్మీపురం వరకు ఊరేగిస్తూ తీసుకెళ్లారు. అక్కడ ఒక సభ జరిపి ఆయనకు సన్మానం చేశారు.

అస్సాం మంత్రి రాజీనామా

షిలాంగ్, అక్టోబర్ 27 (పి టి ఐ)

అస్సాం విద్యామంత్రి శ్రీ డి. కె. బారువా ముఖ్యమంత్రి శ్రీ బి. పి. చాలిహాకు రాజీనామాను సమర్పించారు.

శ్రీ బారువా రాజీనామా లేఖను స్వయంగా అందజేసుకొని ఇవ్వలేదని సంపించారని శ్రీ చాలిహా వ్యక్తిగత కార్యదర్శి తెలియచేశారు.

కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ్ సలహాపై మంత్రి పదవికి రాజీనామా సమర్పించినట్లు రాజీనామా లేఖలో శ్రీ బారువా పేర్కొన్నారు.

ఉస్మానియా వైస్‌ఛాన్సలర్‌గ గుంటూరు మెడికల్ కాలేజిప్రిన్సిపాల్ నియామకం

సమ్మెకు విద్యార్థుల సంకల్పం : ఉద్యమం కొనసాగించాలని అధ్యాపకుల నిర్ణయం

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాదు అక్టోబరు 27

డాక్టర్ డి యస్. రెడ్డి స్థానేఉస్మానియా విశ్వవిద్యాలయ వైస్‌ఛాన్సలర్‌గా గుంటూరు వైద్యకళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి. నరసింహారావును నియమించినట్టు రాష్ట్రప్రభుత్వం నేడు ప్రకటించింది.

సుప్రీమ్‌కోర్టుకు అప్పీలు చేసుకోటానికి డాక్టర్ డి యస్. రెడ్డి పెట్టుకున్న దరఖాస్తును హైకోర్టు నిరాకరించిన కొద్దిసేపటికే ఈ నియామకం జరిగింది.

58 సంవత్సరాలవయస్సుకల డాక్టర్ నరసింహారావు ఏ ఎన్ టి. వ్యాధుల చికిత్సలోనిపుణుడుగా మంచి పేరు తెచ్చుకున్నారు. రేపు ఉదయం ఆయన తన నూతన పదవీబాధ్యతలను స్వీకరించగలరని భావిస్తున్నారు.

విద్యార్థుల సమ్మె

"విశ్వవిద్యాలయ వ్యవహారాలలో ప్రభుత్వం జోక్యం చేసుకోవడం" పట్ల నిరసనగా రేపు సమ్మె చేయాలని ఉస్మానియా విశ్వవిద్యాలయ కళాశాలల విద్యార్థి సంఘాల నాయకులు నేటి రాత్రి పొద్దుపోయిన తరువాత సమావేశమై నిర్ణయించారు.

ప్రభుత్వం జోక్యం చేసుకుంటున్నందునానికి కొత్త వైస్‌ఛాన్సలర్ నియామకమే తార్కాణమని విద్యార్థి నాయకులు తమ ప్రకటనలో పేర్కొన్నారు.

కొత్త వైస్‌ఛాన్సలర్ తమ పదవీ బాధ్యతలను స్వీకరించటానికి వీలు లేకుండా విరోధించటానికి వైస్‌ఛాన్సలర్ ఆఫీసు ఎదుట సత్యాగ్రహం చేయాలని కూడా విద్యార్థులు నిర్ణయించారు.

విద్యార్థులకు అధ్యాపకులకూ అందోళనకరంగా ఉన్న ప్రభుత్వ చర్యను "అసందిగ్ధంగా ఖండిస్తున్నా"మని విద్యార్థి నాయకులు తమ ప్రకటనలో పేర్కొన్నారు.

ఉస్మానియా విశ్వవిద్యాలయ చట్టాన్ని ఇటీవల సవరించడానికి ఉన్న కారణాన్ని వ్యతిరేకించడంలో ఫిజిక్స్ ప్రొఫెసర్ డాక్టర్ ఆర్ సత్యనారాయణనాయకత్వాన ఉస్మానియా యూనివర్సిటీ అధ్యాపకులు డాక్టర్ డి యస్. రెడ్డిలో కలిసి పనిచేస్తున్నారు.

కొత్త శాసనంలోని అంశాలను తిరిగి పరిశీలించే వరకూ ప్రస్తుత వైస్‌ఛాన్సలర్ నే ఆ పదవిలో ఉంచాలని విశ్వవిద్యాలయ సంస్థలను కూడా అలాగే ఉంచాలని అధ్యాపకుల సంఘం కోరుతున్నది.

విశ్వవిద్యాలయ స్వతంత్ర్యాధికార ప్రతిపత్తిని కాపాడాలని కోరుతూ వివిధ కళాశాలల అధ్యాపకులు నేడు సామూహికంగా సెలవు పెట్టి కళాశాలలకు హాజరుకాలేదు.

అధ్యాపకుల సంఘ కార్యవర్గం నేడు సమావేశమై పరిస్థితిని పరిశీలిస్తూఉండగానే కొత్త వైస్‌ఛాన్సలర్ నియామకము

(మిగతా 6వ పేజీలో)

'ఆశ్చర్యమేమీలేదు:' డి.యస్. రెడ్డివ్యాఖ్య

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్ అక్టోబర్ 27

ఉస్మానియా విశ్వవిద్యాలయ వైస్‌ఛాన్సలర్‌గా తమ స్థానేమరొకరినినియమించడం తమకు "ఆశ్చర్యం కలిగించ" లేదని డాక్టర్ డి యస్. రెడ్డి అన్నారు.

"ప్రభుత్వం ఇంత తొందరపాటుగా వ్యవహరిస్తుందని అనుకుంటూనే ఉన్నాను" అని వైస్ ఛాన్సలర్‌గా డాక్టర్ పి. నరసింహారావు నియామకంపై డాక్టర్ డి యస్. రెడ్డి వ్యాఖ్యానించారు.

ఉస్మానియా అధ్యాపకుల సామూహిక సెలవు

హైదరాబాద్: అక్టోబర్ 27

ఉస్మానియా యూనివర్సిటీ, అనుబంధ కళాశాలల అధ్యాపకులు అందరూ సామూహికంగా సెలవుపెట్టి తరగతులకు వెళ్ళకుండా ఉండిపోయారు.

యూనివర్సిటీ స్వతంత్ర్యాధికార ప్రతిపత్తిని కాపాడటానికి ఉద్దేశ్యానికి నిరసనగా ఉస్మానియా యూనివర్సిటీ అధ్యాపకసంఘం ఇచ్చిన ఆదేశాన్ని పురస్కరించుకొని సెలవుద్యమం జరిగింది.

ఈ ఉద్యమంలో 11 కళాశాలలకు చెందిన 700 మంది అధ్యాపకులు పాల్గొన్నారు. వివిధశాఖల అధ్యక్షులు, కళా

(మిగతా 6వ పేజీలో)

బియ్యం ధర తగ్గింపు కోరుతూ మక్దూమ్ నిరాహార దీక్ష

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాదు అక్టోబరు 27

అమ్ముతున్న బియ్యం 79 పైసలకు కిలో చొప్పున కాకుండా 69 పైసలకు కిలో చొప్పున అమ్మాలని కోరుతూ కమ్యూనిస్టు మితవాదవర్గం నాయకుడు శ్రీ మక్దూమ్ మొహియుద్దీన్ నేటి నుండి సెక్రటేరియట్ ముందు నిరాహార దీక్ష ప్రారంభించారు.

మాసెలు, మిర్చి, పప్పులు, ఉల్లిగడ్డ చింతపండు రేషన్ దుకాణాలలో అమ్మాలన్నది మరో అర్థన.

నిరాహార దీక్ష ప్రభుత్వం కళ్లు తెరిపించకపోతే సెక్రటేరియట్ ముందర ముఖ్యమంత్రి కారును నిలవేస్తామని శ్రీ మక్దూమ్ ప్రకటించారు.

69 పైసలకు కిలో చొప్పున అమ్మినప్పటికీ ప్రభుత్వానికి, రేషన్ దుకాణాల వారికీ ఏ విధంగా నష్టంగా ఉండగలదో ఆయన వివరించారు.

నవంబర్ 16 నాడు ఆంధ్రప్రదేశ్ బంద్

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, అక్టోబరు 27

'ఆంధ్రప్రదేశ్ బంద్' ఉద్యమానికి కార్యాచరణ సంఘం నవంబర్ 16వ తేదీని నిర్ణయించినది.

ఈ విషయాన్ని కార్యాచరణ సంఘం సంయుక్త కన్వీనర్లు శ్రీయుతులు ఎస్. ప్రసాదరావు, ఎన్. రాజశేఖరరెడ్డి, తుమ్మల చౌదరి ప్రకటించారు.

రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ బంద్‌ను నిర్వహిస్తున్నామని వారన్నారు. అంతే కాక ధరల పెరుగుదలపట్ల అహార రాజ్యాలను కేంద్రరలకుపరఫరాచేయక పోవడంపట్ల నాగార్జునసాగర్, పోచంపాడు ప్రాజెక్టులకు తగినన్ని నిధులు కేటాయించకపోవడం పట్ల నిరసనగా కూడా ఈ బంద్‌ను నిర్వహిస్తున్నారట. విశాఖపట్టణంలో సమగ్ర ఉక్కుకర్మాగారాన్ని ఏర్పాటుచేయాలని, అందరు ఉద్యోగులకు, ప్రభుత్వ ప్రైవేట్ పరిశ్రమలలోని కార్మికులకు కరువుభత్యం హెచ్చించాలనికూడా వీరు కోరుతున్నారు.

అరోజున వర్తకులు తమ దుకాణాలను, సంస్థలను మూసివేయాలని విద్యార్థులు అధ్యాపకులు ప్రభుత్వోద్యోగులు కూడా బంద్ నిర్వహణకు తోడ్పడాలని వీరు కోరారు.

బంద్ రోజున వివిధ గ్రామాలలో పట్టణాలలో ర్యాలీలు, ప్రదర్శనలు ఏర్పాటుచేసి, అన్నివర్గాల ప్రజలు అందులో పాల్గొనేటట్టుచేయాలనిస్థానిక కార్యాచరణ సంఘాలను ఈ కన్వీనర్లు ఆదేశించారు.

బంద్‌ను శాంతియుతంగా నిర్వహించాలనికూడా వీరు అందరికీ విజ్ఞప్తి చేశారు.

మొరార్జీ కమిషన్ నివేదిక ఒకటికన్న లోక్‌సభకు సమర్పణ

పార్లమెంటు అభిప్రాయం తెలిసినమీదటే ప్రభుత్వనిర్ణయం

న్యూఢిల్లీ అక్టోబరు 27 (పి టి ఐ)

పరిపాలనా సంస్కరణలపై మొరార్జీ దేశాయ్ కమిషన్ సమర్పించినతొలి నివేదికపైపార్లమెంటుఅభిప్రాయం తెలిసేవరకూ నిర్ణయం తీసుకోవడం జరగాలని ప్రభుత్వంభావిస్తున్నట్టుతెలుస్తున్నది.

కమిషన్ నివేదికపై అత్యున్నత స్థాయిలో పరిశీలన జరిగింది.

వర్షాకాలం ఒకటిన తేదీన పార్లమెంటుకు అందివేదికనుసమర్పించాలనినిర్ణయం చేయడం జరిగింది. అరోజునే పార్లమెంటు శీతాకాల సమావేశాలు ఆరంభమవుతాయి.

ఢిల్లీలో గోవధను నిషేధిస్తూ మండలి తీర్మానం

న్యూఢిల్లీ, అక్టోబర్ 27 (పిటిఐ)

శ్రీ మీర్ ముష్తాక్ అహమద్ అధ్యక్షుడుగాగల ఢిల్లీ మెట్రోపాలిటన్ పాలకమండలి కేంద్రపాలిత ప్రాంతంలో గోవధను నిషేధిస్తూ నేడు తీర్మానం ఆమోదించింది.

ఉత్తర ప్రదేశ్‌లో అమలులోవున్న గోవధ నిషేధ చట్టాన్ని ఈ తీర్మానం ద్వారా ఢిల్లీ ప్రాంతానికి వర్తింప చేశారు.

గోవధ నిషేధంకోసం ఉద్యమం ఇంకా సాగుతున్నది. సాధువులు, స్త్రీపురుషులు ప్రతిరోజు పార్లమెంటు భవనం ముందు సత్యాగ్రహం చేయడం అరెస్టు కావడం జరుగుతూనే ఉన్నది.

నేడు 8 మంది మహిళలతో సహా సాధువులు తదితరులు అంతా కలిసి 81 మంది అరెస్టు అయినారు. ఇంతవరకు గోవధ నిషేధోద్యమం సందర్భంగా 1752 మందిని అరెస్టుచేశారు.

తిరుపతి, ఏలూరులో 3 విద్యార్థి నాయకుల నిరాహార దీక్షలు

అమృతరావు పట్ల సానుభూతి సూచకంగా పెక్కుచోట్ల సమ్మెలు

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, అక్టోబర్ 27

విశాఖపట్నంలో ఉక్కు కర్మాగారం స్థాపనకోసం నిరాహారదీక్ష సాగిస్తున్న శ్రీ అమృతరావుపట్ల సానుభూతి సూచకంగా శ్రీ వెంకటేశ్వర యూనివర్శిటీ ఆర్ట్స్ కాలేజికి చెందినవలుగురువిద్యార్థులు ఏలూరు సి.ఆర్.ఆర్. కాలేజికి చెందిన ఒక విద్యార్థి నేటినుండినిరాహారదీక్ష ప్రారంభించారు.

కె.జి.యం. ఆస్పత్రి సూపరింటెండెంట్ నేడు శ్రీ అమృతరావును పరీక్షించారు. పరిస్థితి బాగా నే ఉంది. కాని చాలా నీరసించిపోయారు.

విశాఖపట్నంలో హర్తాళ్

విశాఖపట్నంలో నేడు సంపూర్ణ హర్తాళ్ జరిగింది. దుకాణాలన్నీ మూసివేశారు. రిక్షాలు కూడా నడువలేదు. విద్యార్థినాయకులు నేడు సమావేశమై నిరవధికంగా సమ్మె కొనసాగించ నిశ్చయించారు. రేపు ప్రదర్శన జరపడానికి కూడా నిర్ణయించారు.

తిరుపతిలో వ్యవసాయ కళాశాల వెటర్నరీ కాలేజీలకు చెందిన సుమారు

(మిగతా 4వ పేజీలో)

బోనస్ సమస్యపై డిసెంబరు 15లోగా ప్రతిపాదనలు

కార్మిక యాజమాన్యవర్గాలకు ఉపసంఘం విజ్ఞప్తి

న్యూఢిల్లీ, అక్టోబరు 27 (యు. ఎన్. ఐ)

బోనస్ చెల్లింపు విషయంపై డిసెంబరు 15వ తేదీలోగా తమ తమ ప్రతిపాదనలను పంపవలసినదిగా యాజమాన్య, కార్మిక వర్గాల ప్రతినిధులకు కార్మిక వ్యవహారాల స్థాయీసంఘ ఉపసంఘం విజ్ఞప్తి చేసింది.

బోనస్ విషయంపై యాజమాన్య, కార్మిక వర్గాల ఉభయులకూ అంగీకార యోగ్యమైన సూత్రాన్ని రూపొందించే నిమిత్తం నిన్న జరిగిన కార్మిక వ్యవహారాల స్థాయీసంఘ సమావేశంలో ఆ ఉపసంఘాన్ని ఏర్పాటుచేశారు. నిన్నటి సమావేశంలో అంగీకారం కుదరని ఫలితంగా ఆ ఉపసంఘాన్ని ఏర్పాటు చేశారు.

ముందుగా కార్మికవర్గ ప్రతినిధులు తమ ప్రతిపాదనలు సమర్పిస్తే వాటిపై తమ అభిప్రాయాలు తెలపగలమని యాజమాన్యవర్గ ప్రతినిధులు చెప్పినట్టు తెలుస్తున్నది. అయితే దానికి కార్మిక వర్గ ప్రతినిధులు అంగీకరించలేదు.

పెకింగ్‌కు రష్యా ఆక్షేపణ

మాస్కో అక్టోబర్ 27 రాయిటర్

పెకింగ్‌లోని సోవియట్ రాయబార కార్యాలయం ముందు ఇటీవల ప్రదర్శనలు జరిపించినందుకుగాను చైనాకు నేడు రష్యా ఆక్షేపణ తెలియ చేసింది.

పశ్చిమ జర్మనీ మంత్రివర్గ విచ్ఛిన్నం

బాన్ అక్టోబర్ 27 (రాయిటర్)

పశ్చిమ జర్మనీ మిత్రపక్ష మంత్రివర్గం నేడు చీలిపోయింది. మైనారిటీ ఫ్రీడెమోక్రాట్స్ మంత్రులు నలుగురు బడ్జెట్ వివాదంపై రాజీనామా చేశారు.



పంచాంగం

శుక్రవారం, అక్టోబర్ 28

స్వస్తిశ్రీ పరాభవనామ సంవత్సర ఆశ్వయుజ బహుళ చతుర్దశి మధ్యాహ్నం గం 1-37 నిమిషాలవరకు అదుపరి పూర్ణిమ రేవతి పగ మధ్యాహ్నం గం 3 29 ని॥ల వరకు తర్వాత అశ్వని వర్జ్యం లేదు.

ఉదయ మధ్యాహ్న సమయములు పక్రొత్త ప్రయత్నములకు శుభము కాదు. క్రొత్త వ్యాపారముల ప్రారంభము స్పెక్యులేషన్ క్రీడారంగ సంబంధ విషయములు వ్యాపార సంబంధ విషయములు ప్రయాణములు ఉద్యోగ ప్రయత్నములు శుభ ఫలితములనీయజాలవు.

సాయంత్రము వ్యాపారపు బట్వాడ ములకూ గృహ ముల కొనుగోలు చేయుటకూ స్పెక్యులేషన్‌కూ బహిరంగ సభలకూ ప్రయాణములకూ ఉద్యోగ ప్రయత్నములకూ శుభము.

వ్యాపార రంగం:- వెండి ధర హెచ్చుము బంగారము మూ వెలు మూ రెగిలు ప్రతి ఆకస్మిక [illegible] ఒడిదుడుకులుగా ముండును.

ఆంధ్రభూమి

శుక్రవారం, 28 అక్టోబర్ 66

రక్తిదాయకమైన రాజకీయాలు

రాష్ట్రంలో నడుస్తున్న (అధికారపార్టీ) రాజకీయాల పోకడలో ఒకానొక స్ఫటిక సౌందర్యం లేకపోలేదు. బాహ్యదృష్టికి ధవళంగా గోచరించే స్ఫటికంనుండి దృశ్యమాన జగత్తును చూస్తే పప్ప రోచిస్సులు గోచరిస్తాయి. అంతర్లీనంగా అన్ని వర్ణాలను ధవళకాంతి తనలోయిముడ్చు కుంటుంది.

ఒకానొకప్పుడు సంస్కృత సాహిత్యం గురించి రసవత్తరంగా చెప్పాలనే ఉత్సాహంతో పెద్దలు "బాణోచ్ఛిష్టమిదం జగత్" అన్నారు. ఇక్కడ జగత్తు అంటే సంస్కృత సాహిత్యం మాత్రమేనని మనం అర్థం చేసుకోవాలి. బాణభట్టుని తర్వాత వెలువడిన సంస్కృత సాహిత్యంపై అతని ప్రభావం అంత ప్రగాఢంగా ఉందని తాత్పర్యం.

ఇవాళ సమాజంలో అధికారపార్టీ రాజకీయ ప్రభావం ప్రసరించని రంగమంటూ లేదు. అందువల్ల ఆ పార్టీ ప్రముఖుల ప్రతి పోకడా ప్రతి విన్యాసమూ ప్రముఖ వార్తగా అందరినీ ఆకర్షిస్తుంది. ఎందుకంటే సూర్యరశ్మి చొరబడని ప్రదేశాలు బహుళంగా ఉన్నాయిగాని, అధికార పార్టీ ప్రభావం ప్రసరించని జీవనరంగం లేదు.

రాష్ట్రంలో కొంతకాలం నుండీ అధికారపార్టీ రెండు వర్గాలుగా చీలిపోయిందనీ, శాంతియుతంగా నేటికీ భీషణ సంగ్రామం జరుగుతున్నదనీ అందరికీ తెలుసు. ఒక వర్గానికి నాయకుడు ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి రెండవ వర్గానికి నాయకుడు కేంద్ర మంత్రి శ్రీ సంజీవరెడ్డి ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎన్నికల సంఘంలో ఖాళీగా ఉన్న పదకొండవ స్థానాన్ని భర్తీ చేయడమనే చిన్న విషయాన్ని పురస్కరించుకుని ఉభయ వర్గాలు బలాబలాలు చూసుకున్నాయి. ముఖ్యమంత్రి వర్గానికి విజయం లభించింది.

అంతటితో కథవం ముగుస్తుందా? ముగియదు నిజానికి అప్పటినుండి క్రొత్త అధ్యాయం ప్రారంభం కావాలి; అంచనా ప్రకారం ప్రారంభమైంది. రసవత్తర ఘట్టం యిక్కడనుండి మొదలవుతుంది.

ఓటమిని చవిచూసిన సంజీవరెడ్డి వర్గంవారు తమ బలాన్ని తిరిగి పుంజుకోవడానికి ప్రయత్నాలు చేసుకోవాలిగదా? పదవీ రాజకీయాలలో అంతిమపరిణామం అనేది ఉండదు.

శ్రీ సంజీవరెడ్డిగారు తిరిగి రాష్ట్ర రాజకీయాలలోకి ప్రవేశించబోరనీ, అటువంటి ఉద్దేశం ఆయనకు ఉన్నట్లు తనకు అనిపించలేదనీ, కొద్ది దినాల క్రితమే శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డిగారు అన్నారు. నిన్న మొన్న హైదరాబాదు విచ్చేసిన శ్రీ సంజీవరెడ్డిగారు మాత్రం ఎటూ చెప్పకుండా విషయాన్ని సందిగ్ధంగా వదిలివేశారు. అంతేకాదు. తాను తిరిగి రాష్ట్ర రాజకీయాలలోనికి ప్రవేశించే అవకాశం ఉన్నట్లు ధ్వనించే రీతిగా ప్రసంగించారు. ఢిల్లీ వెళ్లాక అక్కడ పెద్దలతో సంప్రదించి నిదానంగా ఆలోచించి, తమ నిర్ణయమేమిటో సుమారు పక్షం రోజులలో వెల్లడిస్తామన్నారు.

అంతటితో అధికార పార్టీలో సంచలనం ప్రారంభమైంది. నిజంగా వస్తారా? ఆ పరిణామం రావడమే ఖాయమైతే, తమ కర్తవ్యమేమిటని జిల్లా స్థాయి నాయకులలో జిజ్ఞాస బయలుదేరింది. సంజీవరెడ్డిగారు ఆ వాక్యాలు అన్నారో లేదో, రాష్ట్ర ఆర్థికమంత్రి పి. సి. సి. ఉపాధ్యక్షుడూ తమ ఢిల్లీ ప్రయాణం కట్టారు. ఈ అంశంపైన కేంద్ర నాయకులతో ముచ్చటించడానికి కాకపోతే మరిదేనికి? మొత్తం మీద సంజీవరెడ్డిగారు అధికార పార్టీలోని కొందరి మనస్సులలో అయోమయాన్ని తెచ్చిపెట్టారు.

ఊహాగానాలకు యిది నాంది ప్రస్తావన. ప్రజానీకానికి కుతూహలం. ముందు ఏం జరుగుతుంది? — అంటూ అంతులేని తర్జన భర్జనలు.

భవిష్యత్తులో ఏం జరుగుతుందో ఎవరూ చెప్పలేరు. కాబట్టి కుతూహలం రేకెత్తించే ముఠా రాజకీయాల ఆకర్షణ అటువంటిది. అధికారపార్టీ రాజకీయాలు ఎవరికీ మానసికంగా విశ్రాంతి నివ్వవు.

ముఠా తగాయిదాలవల్ల అన్ని స్థాయిల ప్రభుత్వ కార్యాలయాలలోనూ ఒక అనిశ్చిత వాతావరణం ఏర్పడడం తప్పనిసరి. సక్రమమైన పర్యవేక్షణ ఉండకపోరదు. పనిపని కుంటుపడుతుంది. అధికారులు ధీమాగా నిర్ణయాలు తీసుకోలేరు. ఏ నిర్ణయం తీసుకుంటే ఏ చిక్కు వస్తుందోనని సంకోచిస్తారు. అనిశ్చిత రాజకీయ వాతావరణంవల్ల, ముఠా తగాయిదాల వల్ల జనియించే దుష్ఫలితాలలో అదొకటి. మంత్రులకు వ్యవధిఉండదు. రానున్న ఎన్నికలూ, ముఠాలు నియోజకవర్గాలూ, అనుయాయుల సమీకరణ — యివి తప్ప మరొక విషయాన్ని ఆలోచించలేరు. వాటితో నూ. ఎడతెగని ఢిల్లీ ప్రయాణాలతోనూ శారీరకంగా, మానసికంగా అలిసిపోతారు.

ఇంతటి తతంగం దేనికోసం? రాష్ట్ర శ్రేయస్సు కోసమేనా? ఇంచుమించు అనునిత్యం ఢిల్లీయాత్ర అనేది అంత కారుచవకగా ఎందుకు తయారైంది? మంచినీళ్ల ప్రాయంగా ఖర్చుపెట్టడానికి డబ్బు ఎక్కడనుండి వస్తున్నది?- మొదలైన ప్రశ్నలు వేయడం నిరర్థకం, కాంగ్రెస్ అధినేతలు యించుమించు విమానాలలోనే నివసిస్తున్నారు.

వాళ్ల పొదుపరి తనానికి చిహ్నమది!

ఐకమత్యానికి చిహ్నం ముఠా తగాయిదాలు. ఇంచుమించు జిల్లా కాంగ్రెస్ కమిటీ లన్నీ అభ్యర్థుల జాబితాలను రెండురెండు పంపిస్తున్నాయి. పత్రికలనిండా యివే వార్తలు. ముఠాలలో మళ్లీ కులాలవారీ ముఠాలు, కార్పణ్యాలు, తగాయిదాలు మడతపేచీలు. ఎటుచూసినా తృష్ణ తాండవిస్తున్నది!

ప్రజాస్వామ్యమంటే యిదేనా?

అధికారపార్టీ వ్యాపిస్తున్న పొగమంచులో ప్రతిపక్షాల ప్రయత్నాలు మరుగున పడిపోయాయి. అవి ఏం చేస్తున్నట్లు? కష్టపడి కృషి చేస్తుండాలిగాని కనీసపు ప్రచారానికైనా నోచుకోలేకపోతున్నాయి. అధికారపార్టీకున్న ప్రాముఖ్యం వాటికి ఎలా వస్తుంది? తాము ఎన్ని బాధలనుభవిస్తున్నా, పాలక వర్గం అనేసరికి ప్రజలుసమ్మోహితులవుతున్నారు. ముఖ్యమంత్రి వర్గం, సంజీవరెడ్డివర్గం అంటే ప్రజలకున్న ఆసక్తి, ఏం జరుగుతున్నదో ఎప్పటికప్పుడు తెలుసుకోవాలనే తహతహ, ప్రతిపక్షాలగురించి ఎందుకుంటుంది? అర్థవంతమైన ప్రతిపక్షాలు కాంగ్రెస్‌ను విమర్శించడం మినహా మరేమీ చేతకాక తమలో తాము కలహించుకుంటూ కాలక్షేపం చేస్తున్నాయి.

మనది అడ్డపీతవడక ప్రజాస్వామ్యం. దేశం ఏమవుతున్నదనే ఆందోళన ఎవరికీ లేదు. కాంగ్రెస్ పెద్దలకు బొత్తిగా లేదు. వారికు దేశం కన్న పార్టీ ముఖ్యం; పార్టీ కన్న తమ ముఠా ముఖ్యం. ఇంకా మెట్లు దిగితే ముఠా కన్న కులం ముఖ్యం. దేశాన్ని ఎన్ని సమస్యలు పీడిస్తున్నా సరే, తమతమనాయకత్వాన్ని నిలబెట్టుకోవడమొక్కటే ఏకైక ధ్యేయం, ఒకందుకు మనం కాంగ్రెస్ పార్టీని అభినందించి ధన్యవాదాలు చెప్పుకోవాలి. వాళ్లలో అంతఃకలహాలూ, ముఠా పెనుగులాటలూ లేకపోతే దేశంలో రాజకీయాలు నిస్సారంగా చప్పగా ఉండేవి, ఆ ప్రమాదం లేకుండా క్షణక్షణం రాజకీయాలను —ఒకే ఒక పార్టీ—రక్తి కట్టిస్తూండడం గొప్ప విషయం కాదా?

భారీవిద్యుత్పరికరాల ఉత్పత్తికి సమగ్రపథకం

న్యూఢిల్లీ, అక్టోబరు 27

1981 దాటి వరకు దేశంలో 20 లక్షల కిలోవాట్ల విద్యుదుత్పాదక శక్తిమేరకు హైడ్రాలిక్ టర్బైన్లు, అవసరం వంటి భారీ విద్యుత్పరికరాలు అవసరమవుతాయి. మన అవసరాలమేరకు ఈ పరికరాలు భోపాల్, హరిద్వార్‌లలో ఏర్పాటైన భారీ విద్యుత్పరికరాల ఫ్యాక్టరీలలో ఉత్పత్తికాగలవని అభిప్రాయపడ్డారు. అదిరి టర్బైన ఉత్పత్తికూడా అవసరాలకు అనుగుణంగా ఉంటుంది. కనుక ప్రస్తుతానికి వీటి ఉత్పత్తిశక్తి పెంపొందించివేయవలసిన అవసరం లేదు. 1980-81 దాటికి 80 లక్షల కిలోవాట్ల విద్యుదుత్పాదకశక్తి మేరకు టర్బైను జనరేటర్లు అవసరం అవుతాయి. కాగా భోపాల్, హరిద్వార్, హైదరాబాద్‌లలోని ఫ్యాక్టరీలలో 80 లక్షల 50 వేల కిలోవాట్ల విద్యుదుత్పాదకశక్తి మేరకు అది ఉత్పత్తికాగలవని అంచనా, తిరుచునాపల్లి బాయిలర్ల ఫ్యాక్టరీ ఉత్పత్తిశక్తి పెంపుదలనుగురించి మరో ఫ్యాక్టరీ నిర్మాణావకాశాలను గురించి పరిశీలించవలసిన అవసరమున్నది.

4వ పంచవర్ష ప్రణాళికలో భారీ విద్యుత్పరికరాలు ఏమేరకు అవసరం అవుతాయో అంచనావేసి నివేదిక అందచెయ్యడానికిగాను ప్రణాళికా సంఘం ఈ సంఘం నియమించారు. శ్రీ బల్కి సింగ్ అధ్యక్షతక్రింద పారిశ్రామిక వ్యవహారాల సంఘాన్ని ఏర్పాటుచేసింది. ఈ సంఘం నివేదికలో పై విశేషాలు వెల్లడి అయ్యాయి.

'దేశంలో బియ్యం కొరత తీర్చగల 'తైచుంగ్ నేటివ్-1'

క్రితం మూడు ప్రణాళికల కాలంలో మన దేశఆహార ధాన్యాల ఉత్పత్తి 70 శాతం హెచ్చింది. 1950లో ఆహార ధాన్యాల ఉత్పత్తి 5 20 కోట్ల టన్నులు; 1964-65 నాటికి ఈ ఉత్పత్తి 8 86 కోట్ల టన్నులకు హెచ్చింది. 1964-65 సంవత్సరంలో వర్షాలు వాతావరణం అనుకూలంగా ఉండడం వల్ల దేశమంతటా సమృద్ధిగా పంటలు పండినప్పటికీ, పరిశ్రమ ఆహారం కొరత కనిపించింది.

15 సంవత్సరాలలో మన జనాభా కూడా 18 కోట్లు హెచ్చింది. అంతకాక పాకిస్తాన్‌తో విరుద్ధం జరిగిన యుద్ధం మూలంగాను, దేశమంతటా అనావృష్టి ఏర్పడి పంటలు నష్టం కావడం మొదలైన ఇబ్బందులవల్ల మన ఆహార పరిస్థితి పూర్తిగా క్షీణించింది. పైగా, గత 20 సంవత్సరాల నుంచి మనకు ఆహారధాన్యాలు ఎగుమతి చేస్తూ పెద్దపెట్టున సహాయం చేస్తున్న అమెరికా ముందు ముందు ఈ సహాయం ఇంత విరివిగాను ఉదారంగాను ఉండదని స్పష్టం చేశారు.

ఈ పరిస్థితిలో ఆహారం విషయంలో స్వయం సమృద్ధిని సాధించడం మన దేశానికి అతి కర్తవ్యమైంది. వచ్చే కొద్ది సంవత్సరాలలో దిగుమతులను కనీస మాత్రంగా తగ్గించేందుకు భారతదేశం క్రొత్త ఆహార విధానాన్ని రూపొందించింది.

మనదేశంలో సాగవుతున్న మొత్తం 88 కోట్ల ఎకరాల్లో పదవ భాగం — 8 కోట్ల ఎకరాల్లో—అదనంగా 2 50 కోట్ల టన్నుల ఆహారధాన్యాలను పండించడం, ఈ నూతన విధానం ప్రధానోద్దేశం. ఇందులో దాదాపు 60 లక్షల ఎకరాలలో కనీసం 60 లక్షల టన్నుల ఆహార ధాన్యాన్ని అదనంగా ఉత్పత్తి చేయడం ప్రస్తుత సంవత్సరం లక్ష్యం. బియ్యం కొరత. గోధుమల కొరతకంటే చాలా తక్కువైనప్పటికీ, ఇతర దేశాల నుంచి దిగుమతి అవకాశాలు బహు స్వల్పం కనుక, అదనంగా వరి ఉత్పత్తికి ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చారు. ఈ లక్ష్యంలో 26 17 లక్షల ఎకరాలు వరి పొలాలు, కాగా నీటి వసతి కలిగిన భూములను ఎంపికచేసి వాటిలో పంటలు అత్యధికంగా పండేటందుకు అవసరమైన సదుపాయాలన్ని. సాంద్ర వ్యవసాయ పథకములలోనున్న జిల్లాలలో వసతి కలిగించి తోడ్పడటం కూడా ఈ నూతన విధానం ప్రధాన లక్ష్యం.

ఆహార కొరతను తొలగించే ఈ ఉద్యమం అపూర్వమైన ఫక్కీలో పెద్దపెట్టున జరుగుతుండని అధికారులు చెబుతున్నారు. కేంద్ర మూ రాష్ట్రాల మధ్యనే కాక, రాష్ట్రాల మధ్యను, వ్యవసాయాభివృద్ధికి సంబంధించిన వివిధ సంస్థల మధ్యను పూర్ణ సహాయ సహకారాలు లభ్యమయ్యేటందుకు ప్రత్యేక యంత్రాంగాన్ని. "అధిక దిగుబడి వరి పాగు అభివృద్ధి పథకం" క్రింద ఏర్పాటు చేశారు. ఇందు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వ్యవసాయ శాఖలు, విజ్ఞాన శాస్త్రవేత్తలు జాతీయ విత్తనాల సంస్థ భారత ఆహార ధాన్యాల సంస్థ లాంటివి కూడా పాల్గొంటున్నాయి.

ఈ కార్యక్రమాచరణలో అధికోత్పత్తినిచ్చే క్రొత్త విత్తనాల ప్రాముఖ్యం మహత్తరమైనదని వేరే చెప్పనక్కరలేదు. అలాంటి క్రొత్త విత్తనాల అన్వేషణ చాలా కాలంగా భారతదేశంలోను, వరిపాగుచేసే ఇతర దేశాలలోను జరుగుతున్నది. పరిశోధనల ఫలితంగా, పొడుగ్గాపుండే మన వరిమొక్కలు ఎక్కువ ఫలితాలనివ్వవని శాస్త్రజ్ఞులు గుర్తించారు. మన మొక్కలు సూర్యరశ్మి ప్రయోజనాన్ని పొందలేవనీ, రసాయన ఎరువులు హెచ్చు, ఉపయోగాన్ని భరించలేవనీ, అందువల్ల మన ఉత్పత్తి స్థాయి చాలా తక్కువనీ గమనించారు. ఈ విషయంలో అంతర్జాతీయ వరి పరిశోధనా సంస్థకూడా ప్రయోగాలు కొనసాగించింది. ఆ సంస్థ సహాయంతో భారత దేశానికి, విదేశాల నుంచి కరచగా ఉంటే మొక్కల రకాలనుకూడా మన దేశానికి వచ్చాయి. వీటి ఆధారంగాను వీటిని మన దేశంలో ఉపయోగంలో మున్న రకాలను కలిపి క్రొత్త రకాలను తయారు చేశారు. అలా తయారైనవే తైచుంగ్ నేటివ్ 1, తైనాన్-3, తైచుంగ్-65, తైనాన్ 2, పడిట-27, సి 4 63; రకాలు. శ్రీ కె. రామయ్య అధ్యక్షాన 1950లో పడిట-27 రూపొందింది. ఇండోనేషియాలో విదేశీ కురచ రకాల్లోనున్న మగుణాలు—తక్కువ కాలంలో, ముమ్మారు 4మాసాల్లో పంటకువచ్చి, హెచ్చు దిగుబడిని పుంజుకోని అదనంగా ధాన్యపు గింజలు నిచ్చే శక్తి ఉన్నాయి. కాని ఇతర కురచ రకాల వలెనే దీనికి కూడా అకురాలు ఇచ్చిమిడతలు మొదలైన క్రిములబాధకు లోనయ్యేగుణం ఉన్నాయి. ఏగా అన్ని రకాల భూములలోను పంటకు ఈ రకం పనికిరాదు. అలాగే తైచుంగ్ నేటివ్-1 కూడా [illegible] మొదటి పంటకు పనికిరాదు. ఇగిర జాలవ సౌకర్యాలు లేక నిలిచిన పొలాలకు తగదు. ఆకురాలు ఇచ్చుకూడా అత్యంత వేగంగాను విస్తృతంగాను వీటి కంటుకుంటుంది. సమయానికి క్రిమినాశన మందులు [illegible] వాడకపోతే పంట నష్టమవుతుంది. అఖిలభారత వరిపాగు అభివృద్ధి పథకం ప్రధానాధికారి శ్రీ యస్. వి. యస్. శాస్త్రిగారే ఈ శాస్త్రీయ విషయాలు తెలియచేశారు. ఈ దృష్టితో ఒక ప్రత్యేక అత్యవసర కార్యక్రమాన్ని రూపొందించి వివిధ రాష్ట్రాలలోని పరిశోధనాగారాలలోను కటక్‌లోని కేంద్ర వరి పరిశోధనా సంస్థలోను పైలోపాలు లేకుండా అధికంగా ఉత్పత్తినిచ్చే మిశ్రమ విత్తనాలను రూపొందించడానికి ప్రయోగాలు జరుగుతున్నాయి. కొంత అభివృద్ధిని కూడా సాధించారు.

కాని ఇంతలో గా సాధ్యమైనంత మేరకు వరి ఉత్పత్తిని హెచ్చించేటందుకు పైన పేర్కొన్న అధిక రకాల మిశ్రమ విత్తనాలను రైతులకు విస్తృతంగా అందచేయాలని ప్రభుత్వం నిశ్చయించింది. ఈ అంశంలో తైచుంగ్ నేటివ్ 1కే ప్రాధాన్యత ఇచ్చారు.

అప్పటో భారత ప్రభుత్వ డిప్యూటీ అగ్రికల్చరల్ కమిషనర్ డాక్టర్ జి. వి. చలం 1964 డిసెంబరులో తై చే 1 విత్తనాలను ఆంధ్రప్రదేశ్ గుజరాత్ ...

బి. నాగేశ్వరరావు

ఒరిస్సా రాష్ట్రాలలోని నాలుగు కేంద్రాల్లో కొందరు ఉత్సాహవంతులైన రైతులకిచ్చి పండించమని ప్రోత్సహించారు. దీని ఫలితం అత్యద్భుతంగా ఉందని ఎకరానికి పిడు వేలనుంచి ఎనిమిది వేల పౌండ్ల మేరకు పంటపండిందని అధికారులు పూర్వకంగా చెబుతున్నారు. ఈ ప్రోత్సాహకరమైన ఫలితాన్ని చూసి భారత ప్రభుత్వం అంతర్జాతీయ వరి పరిశోధనా సంస్థ ద్వారాను స్థానికంగాను ఈ రకం విత్తనాలను సేకరించి 15 రాష్ట్రాల్లో 166 ఎకరాల్లో వేయించారు. సగటున ఎకరానికి 6 వేల పౌనుల పరిపాయం వచ్చింది 1966 లోనే రెండవ పంట కాలంలో 10,000 ఎకరాలకు విత్తనాలు సరఫరా చేశారు. భారత గణాంక పరిశోధక సంస్థ వారు ఆరియ గోదావరిజిల్లాలలో చేసిన సర్వే ప్రకారం మొత్తంమీద తైచుంగ్ నేటివ్ 1 ఫలపాయం మామూలు రకాల్—కన్న 78 శాతం హెచ్చుగా లభించిందని తేలింది ఈ రైతులవద్ద విత్తనాలను సేకరించి ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర మధ్యప్రదేశ్ ఒరిస్సా ఉత్తరప్రదేశ్ పంజాబ్ రాష్ట్రాలలో మొత్తం అరులక్ష ఎకరాలకు ఈ సంవత్సరం మొదటి కారు పంటకు పంపిణీ చేశారు.

దేశంలో వివిధ ప్రాంతాలకు చెందిన రచయితలు ఈ కార్యక్రమాచరణ విధంగా జరుగుతున్నదో పరిశీలించటందుకు, ఈ మాసంలో ఆంధ్రప్రదేశ్ ఒరిస్సా, మధ్యప్రదేశ్‌లలో పర్యటన చేశారు, స్థానిక అధికార్లతోను ఈ పంటనువేసిన రైతులతోను ప్రత్యక్షంగా చర్చించే అవకాశం పత్రికా రచయితలకు కలిగింది. హైదరాబాదువద్దనున్న రాజేంద్రనగర్‌లోని వ్యవసాయ పరిశోధనాసంస్థ సందర్శనం ఈ పర్యటనా కార్యక్రమంలో మొదటి అంశం. పైరకాల మిశ్రమరకాలేకాక భారత వరి పరిశోధనాసంస్థలోను, ఇతర పరిశోధనా సంస్థల్లోను, స్థానికంగాను తయారుచేసిన మిశ్రమజాతి విత్తనాలు రాజేంద్రనగర్ పొలాలలో ప్రయోగించబడుతున్నాయని. అంతే ఈ పరిశోధనాసంస్థ అధికారి గోవిందరావు గారు కూడా మొదటే, తైచుంగ్ నేటివ్ 1 ఆంధ్రదేశంలో మొదటిపంటకు పనిమాత్రం పనికిరాదని స్పష్టంగా చెప్పారు. స్వల్పకాలంలోనే (120రోజుల్లో) కోతకు రావడం, హెచ్చు ఎరువులతో ఎకరాకి 6 వేలకుమించి ధాన్యం ఉత్పత్తి కావటంలాంటి సుగుణాలు ఉన్నప్పటికీ జబ్బులను ఎదిరించే శక్తిలేని ఈ జాతి మొక్కలు పనికిరావని ఆయన చెప్పారు అందుకే తై. నే.1, తైచుంగ్ 65 మిశ్రమంతో తయారైన క్రొత్తరకం బి ఆర్ 45. ఈ విషయంలో మెరుగైనదని ఆయన భావిస్తున్నారు. తై. నే 1 కంటే అరుఅంగుళాలు పొడుగ్గా ఉంటుంది కాని ఆకురాలు ఇచ్చు దీనికుండదు. ఉత్పత్తికూడా తక్కువగాక డదన్నారు. ఇత దీనిగురించేకాక ఇతరరకాల గురించి కూడా పరిశోధన ప్రయోగాలుజరుగుతున్నాయి తై. నే 1 బియ్యం ముతకగా ఉంటుంది, స్థానికప్రజలకు రుచించక పోవచ్చును. కాగా దీని వాడకాన్ని హెచ్చించేటందుకు స్థానికమైన హెచ్ ఆర్. 12తో మిశ్రమించవలసి వస్తున్నారు కూడా రాజేంద్రనగర్‌లో జరుగుతున్నాయి.

ఆంధ్రదేశంలో మొదటి పంటక్రింద 60,000 ఎకరాల్లో క్రొత్త మిశ్రమ విత్తనాలు వేశారు. ఇందులో 40,000 ఎకరాల్లో తై. నే. 1 వేశారు. రెండవ (రబీ) పంటక్రింద అరులక్షల ఎకరాల్లో ఈ విత్తనాల ఉపయోగానికి ఏర్పాటు జరుగుతున్నది

భారీ నీటి పారుదల సౌకర్యం లేనివల్లి గొండజిల్లాలో వేయి ఎకరాల్లో తై నే 1 విత్తనాలు వేశారు. ఉత్సాహంతో స్వయంగా ముందుకు వచ్చిన రైతుల సహాయంతో ఈ కార్యక్రమం జరుగుతున్నది ఈ జిల్లా ఎక్కడా ఇంత వరకు ఆకురాలు ఇచ్చు ఈ మొక్కల కంటలేదని జిల్లా వ్యవసాయ అధికారి చెప్పారు. సమయానికి ఎరువునిచ్చి క్రిమినాశన ధర్మాలు తీసుకున్నపొలాల్లో పంట సంతృప్తికరంగా ఉంది

గుమ్మడిపల్లి గ్రామసర్పంచ్ రామచంద్రారెడ్డి అనే ఎనిమిది ఎకరాల వరిచేను యిందులో 50 సెంట్లలో తై. నే. 1 విత్తనాలు వేశారు. విత్తనాలు ఎరువులిచ్చి అంతా హెచ్చుగానే వచ్చినా అన్నారాయన మొక్కలు [illegible] లేదు. [illegible] తిరుతుందని రామచంద్రారెడ్డి అన్నారు. పొలాలకు వదిన అల్లాల రెడ్డిగారు పెద్దభూస్వాములు. 80 సెంట్లలో ఈ రకం విత్తనాలు వేశారు. దీనికి కోండ బాలాకాలో సాధారణంగా కాకే ధాన్యంవచ్చే ఎకరాకి 24 బస్తాలు వస్తాయి.

తై. నే 1 కనీసం 40 బస్తాలు దిక్కుతాయని వీరు భావిస్తున్నారు మామూలు విత్తనాల పల్లెకరాకి రూ 600 వస్తే, తై నే 1 మూలంగా రూ 1600 రాగలవనే దీమాతో వారున్నారు.

కృష్ణా తూర్పు పశ్చిమ గోదావరి గుంటూరు జిల్లాలో తై. నే. 1 సాగుకు జాతీయ విత్తనాల సంస్థ ఆహార ధాన్యాల సంస్థ సంయుక్తంగా కృషి చేస్తున్నారు మొదటి పంట క్రింద 20,800 ఎకరాల్లో ఈ సాగు జరుగుతున్నది ఇందుకు విత్తనాలను విత్తనాల సంస్థ సరఫరా చేసింది, కావలసిన ఎరువులను ఆహారధాన్యాల కార్పొరేషన్ సరఫరా చేయడమే కాక వ్యవసాయ శాస్త్ర ప్రవీణుల సలహా సంప్రతింపులు, నిత్యం పర్యవేక్షణ సదుపాయం కూడా కలిగించింది ఇప్పటివరకు జరిగిన కోతలలో ఎకరానికి సగటున 30 మంచి 40 బస్తాలు (187 కిలో గ్రాములు) పండాయని ఈ సంస్థవారు చెబుతున్నారు క్రిముల మూలంగా కలిగే ఆకురాలు ఇచ్చు చాలా తక్కువగా కలిగిందని వ్యాపారాస్తు ... అధారపడే చెరువుల క్రింద భూములో కూడా మామూలు విత్తనాల పంట కంటే చాలా అధికంగా పంట వచ్చిందని ఎకరాకి అదనంగా రూ 140 ఖర్చుచేస్తే, రూ 800 అదనంగా రైతుకు వచ్చిందని చెప్పారు, మిలులో రాయబడి కూడా తై. నే 1 కు 78 శాతం రాకా ఉంటుందన్నారు.

కృష్ణా జిల్లాలో అభ్యుదయగాములైన కొందరు రైతులు ప్రతినికరాల ఉత్పత్తిని హెచ్చించాలనే ఉద్దేశంతో "టన్నేజ్ క్లబ్" స్థాపించుకున్నారు. ఈ క్లబ్బు సభ్యులు తై. నే 1 పంట అత్యుత్తమ శక్తిని ఉపా హస్స చూపుతున్నారు. ఉద్యమం ఉత్సాహంతో గోదావరి జిల్లాలో కూడా వ్యాపించింది. అంటట. పెనుమంచిలి, కోడమంచిలి గ్రామాల రైతులు 400 ఎకరాల్లో ఈ విత్తనాలు వేసి సగటున ఎకరాకి 18 బస్తాల 88 బస్తాలు పండించి పెద్ద ఉత్పత్తిని జయపుతున్నారు. ఈ సందర్భంలో భారతవ్యవసాయ మంత్రాంగానికి పెద్ద ప్రొపెసర్ ఐపాలా కరించారు. డాక్టర్ చలం గారికి ఒక రజత పేటికను సమర్పించి సత్కారించారు. అవాప్తి కాలాంతరంలోను, చిచిటిభూముల్లోను తై. నే. 1 పంట బాగా ఉందని ఈ క్లబ్ సభ్యులు చెప్పారు. క్రితం ఖరీఫ్ పంటలో అత్యధికంగా పండిన పంట 44 బస్తాలు, కనిసం 30 బస్తాలు. ఈ పంట కాలంలో సగటున ఉత్పత్తి మామూలు కంటే 70 శాతం హెచ్చుగా లభించింది. ఈ విత్తనాలువేసిన రైతుల్లో 29శాతం కంటే హెచ్చు పండించిన వారు 60 శాతం ఉన్నారు ఇంతకంటే మంచి విత్తనం లభ్యమయ్యేవరకు తై. నే. 1 విత్తనాలనే వాడాలనే కృతనిశ్చయం రైతులలో కనిపించింది

ఇతే తై-నే 1 చాలా ప్రమాదకరమని లేక అంత మేలురకమైనది కాదని విశ్వసించే వారుకూడా మాకు తటస్థపడక పోలేదు. టన్నేజ్ క్లబ్ వారు విజయవాడలో మాకు చేసిన విందాన సభలోనే గొల్లపూడి ప్రకాశరావనే రైతు తై. నే 1 ని ఖండించారు. ఈ రకంవల్ల కొంత జబ్బు పొలాలన్నింటికీ పాకే ప్రమాదమున్నదని ఇందుకు రుగుకనిపించటంలేదని, పెటిలు పెటిలు నుబడికి నగిసటు ఫలితం రావడం లేదని అమితన పూర్వకంగా తెలుపుతున్నానని ప్రకాశరావుగారు చెప్పారు. కృష్ణా జిల్లా వ్యవసాయ శాఖాధికారి టి వెంకటసుబ్బారెడ్డిగారు కూడా తమ నివేదికలో తై-నే-1 పట అంత ఉత్సాహాన్ని ప్రకటించలేదు ఏమంతరాల దాయకమైనది కాదని, దిరికోసం వరి క్రిమి పెట్టెలన్ను మామూలు రకాల విత్తనాలకే పెడితే జరిగే ఫలితం రాదని చెప్పారు

శ్రీకాకుళం జిల్లాలో తై-నే 1 వేసిన రైతులు ఉత్సాహంగా కనిపించారు ఎకరానికి 8 000 కిలో గ్రాములు (40 బస్తాలు) పండి రావని దృష్టితో రైతులుకూడా ఉన్నారు. ఏక ఉతాపోకిక కారణం తెలియలేదు ఈ వాడిన భారీ ప్రభుత్వం అవసరమైన ఎరువును క్రిమినాశన పదార్థాలను సరఫరా చేయడమే కాక రకాలు మైన ధరను కూడా నిర్ణయించి పంట నుండి ఒకరిడు చేయడానికి సంసిద్ధంగా ఉన్నది

శ్రీకాకుళం జిల్లా వ్యవసాయాధికారి కూడా తై-నే 1 తమ జిల్లాకు యోగ్యమైనది కాదన్నారు ఇక్కడ నాట్లు వేయడం చాలా ఆలస్యంగా ఆగస్టు సెప్టెంబరులో ప్రారంభమవుతుందని ఇందుకు చెబూన్ 2 చాలా తగినదని అన్నారు. అవరసమైతే రెండవ పంటకు తై-నే. 1 వాడవచ్చునన్నారు

ఒరిస్సా రాష్ట్రంలో 88,000 ఎకరాలలో తై-నే 1 విత్తనాలు వేశారు వీటిలో 6000 ఎకరాలు కాగా నీటిపారుదల సౌకర్యం కల కటక్ జిల్లాలో ఉన్నాయి ఈ జిల్లాలో సగటు పంట 70 మణుగుల నుంచి 117 మణుగుల దాకా ఉన్నదని రైతులు జిల్లా అధికారులు కూడా చెప్పారు

మధ్యప్రదేశ్‌లోని రాయపూర్ జిల్లాలో 6600 రైతులు తమ 27 000 ఎకరాల భూమిలో ఈ తై-నే 1 విత్తనాలు నాటారు ఎకరానికి 100 పౌనుల నత్రజని 80 పౌనుల ఫాస్ఫోరస్ 30 పౌనుల పొటాష్ ఎరువు వేటారు. కనీసం అరుసార్లు స్ప్రేయింగ్ చేయవలసి వచ్చింది. ఐతే పంట బాగానుంది 58 మంచి 93 మణుగుల దాకా పండించుతున్నారు

రాయపూర్ జిల్లాకు తై. నే. 1 ఆంధ్రదేశం నుండా ప్రయాణించింది ఆంధ్రదేశం పశ్చిమ గోదావరి జిల్లాలో రైతులు పండించిన విత్తనాలను దాడుకున్నారని రాయపూర్ రైతులు కొందరువచ్చి చూడడానికి పెళ్ళారు. తిరిగివచ్చి తాముకూడా ఆ విత్తనాలనే నాటడానికి నిశ్చయించుకున్నారు.

ఆంధ్రదేశంలోనే కాక మధ్యప్రదేశ్‌లోకూడా వ్యవసాయశాఖాధికారులు ఈ తై నే 1 పట అంత ఉత్సాహాన్ని కనపరచడంలేదు పంటపోవడకు సంరక్షణకు చాలా శ్రమపడవలసి రావడం ఇందుకు కారణం కావచ్చును.

అంటే తై.నే 1తో మన ఆహార సమస్య పరిష్కారమైపోతుందని కాదు. అధికోత్పత్తికి అదొక్కటే అన్ని విధాలా యోగ్యమైనది తిరుగులేనిది అని కాదు.

